క్లుప్తంగా

ఆహ్వానం..



డీవీజీ శంకరరావును ఆహ్వానిస్తున్న డాక్టర్ జయచంద్రనాయుడు, డాక్టర్ అప్పలనాయుడు

విజయనగరం ఫోర్ట్: ఐఎంఏ భవన ప్రారంభోత్సవానికి రావాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావును ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్రనాయుడు, డాక్టర్ సంబంగి అప్పలనాయుడు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆదివారం భవనం ప్రారంభిస్తామని జయచంద్రనాయుడు తెలిపారు.

బాబోయ్ ఎండలు..



నిర్మానుష్యంగా మారిన రాజావీధి

పూసపాటిరేగ: కొద్ది రోజులు ఎండలు మండుతున్నాయి. భానుడు ఉగ్రరూపం దాల్చడంతో 42 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం ఉదయం పది గంటలకే సూర్యుడు సుర్రుమనిపించడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఇంటి నుంచి ఎవ్వరూ బయటకు రాకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రాజావీధి జన సంచారం లేక బోసిపోయింది.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



గోవిందపురంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

పూసపాటిరేగ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గోవిందపురం, చౌడువాడ గ్రామాలలో పోలీసులు శనివారం రాత్రి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్సై ఎ. సన్యాసినాయుడు, ఆర్‌పీఎస్‌ఎఫ్ సిబ్బంది కవాతు నిర్వహించి, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

డెంకాడ: త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను మండలంలోని మోపాడలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు శనివారం ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి రచనలను కొనియాడారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక విజయనగరం జిల్లా, పట్టణ కమిటీ ప్రతినిధులు ప్రసాద్, రాజప్పడు, ఆదినారాయణ, వంశీ, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలి

• జేఎన్‌టీయూ (జీవీ) ఐటీ హెచ్‌ఓడీ తిరుమలరావు



మాట్లాడుతున్న జేఎన్‌టీయూ (జీవీ) ఐటీ హెచ్‌ఓడీ తిరుమలరావు

డెంకాడ: విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని జేఎన్‌టీయూ (జీవీ) ఐటీ హెచ్‌ఓడీ డాక్టర్ బి.తిరుమలరావు అన్నారు. మోపాడ సమీపంలో ఉన్న ఎన్‌ఎస్ ఆర్‌ఐఈటీ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య వికాసవంతంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్.ప్రసాద్‌రాజు, విశిష్ట అతిథి దివాకర్, ప్రిన్సిపాల్ ఎంఏ ఖాదర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

కార్తికేయునికి క్షీరాభిషేకం

విజయనగరం టౌన్: ఫూల్‌బాగ్ లక్ష్మీగణపతి కాలనీలో కొలువైన 60 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, స్వామి ఉపాసకుడు కర్రి వెంకటరమణ సిద్ధాంతి ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజాము నుంచే పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బేతా కృష్ణారావు, కార్యదర్శి ఇసరపు శ్రీనివాస గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు దువ్వు శ్రీనివాసరావు, కోశాధికారి వారణాశి సతీష్‌కుమార్, బెహరా కూర్మారావు, ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి...



జిల్లా కేంద్రంలోని 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

• వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి
• నగరంలోని 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

విజయనగరం: ఐదేళ్లలో సంక్షేమ పాలన అందించిన సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని నిండు మనస్సుతో మరోసారి ఆశీర్వదించాలని డిప్యూటీ స్పీకర్, విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. నగరంలోని 42వ డివిజన్ కామాక్షినగర్, తదితర ప్రాంతాలలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శనివారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో తాము అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నగరంలో చేసిన అభివృద్ధి పనులను స్థానికులే చెప్పడంతో కోలగట్ల, తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, అభివృద్ధే ధ్యేయంగా ఐదేళ్ల పాటు కోలగట్ల వీరభద్రస్వామి అహర్నిశలు కృషి చేశారన్నారు. పెద్ద పల్లెటూరుగా పేరున్న నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. రాష్ట్రంలో ఓ వైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తే.. నియోజకవర్గంలో కోలగట్ల వీరభద్రస్వామి అభివృద్ధి చేసి చూపించారని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ.. తమ డివిజన్‌లో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కోలగట్ల వీరభద్రస్వామి పరిష్కరించారన్నారు. రహదారులు, కాలువలు, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పించారని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించారన్నారు. కోలగట్ల వీరభద్రస్వామి కుమార్తె డాక్టర్ సంధ్య మాట్లాడుతూ, నగరంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ప్రస్తుతం జరిగిందన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా పార్కు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని చెప్పారు. అలాగే చెరువులను అభివృద్ధి చేసిన ఘనత కోలగట్లకే దక్కుతుందని తెలిపారు. మరోసారి ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వి.విజయలక్ష్మి, డాక్టర్ నాగాభిషేక్, పిన్నింటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగన్ హామీ ఇస్తే నెరవేరుస్తారు..

విజయనగరం: మాట తప్పకుండా, మడమ తిప్పకుండా 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని నమ్ముతారా... అధికారమే పరమావధిగా దొంగచాటు అబద్ధాలు చెప్పే ప్రతిపక్ష నేత చంద్రబాబు మాటలు నమ్ముతారో తేల్చుకోవాలని వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 8, 29,30, 32 డివిజన్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడుతూ, 14 ఏళ్ల అధికారం అనుభవించిన ప్రతిపక్ష నేత చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేసిన అమ్మఒడి పథకం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించిన పథకాలను కాపీ కొట్టి వాటిని రెట్టింపు చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు. హామీలన్నీ అమలు చేశాం కాబట్టే ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగర ప్రజలకు అవసరమైన తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, కాలువలు, తదితర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అంతేకాకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల మంచి కోరి పాలన సాగించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. స్థానిక శాసనసభ్యుడిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశాల్లో నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, పార్టీ జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



8వ డివిజన్ లంకవీధిలో జరిగిన ప్రచార సభలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం..



నెల్లిమర్ల రూరల్: కొండవెలగాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, పక్కనే ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు

• ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని కొండవెలగాడ, కొండగుంపాం, గరికిపేట, పూతికపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని పేదలకు మేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేరుగాంచారని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీన వృద్ధులకు పింఛన్లు అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు.

జనసేన అభ్యర్థికి ఓటు అడిగే హక్కు లేదు..

జనసేన అభ్యర్థి నాగమాధవికి నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. కరోనా సమయంలో ప్రజలు బయటకు రాలేక ఇబ్బంది పడిన సమయంలో నాగమాధవి అమెరికాలో తలదాచుకుందని, అలాంటి ఎన్‌ఆర్‌ఐ మనకు అవసరమా అని ప్రశ్నించారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో తాను ప్రజలకు అండగా నిలిచానని గుర్తు చేశారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా కుటుంబ సభ్యుడి వలే అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వచ్చే నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీను, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నాయకులు దంతులూరి గిరిబాబు, రాజబాబు, గోవింద, చనమళ్ల తులసి, సర్పంచ్‌లు పతివాడ అప్పన్న, గుంటమాని గౌరి, లెంక మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మొయిద ఆక్కోజీ, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే..

నెల్లిమర్ల: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 7, 8, 9, 10 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ చైర్మన్లు కారుకొండ వెంకటకృష్ణారావు, సముద్రపు రామారావు, తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, బూర సుజాత, చిక్కాల సుమతి, కో ఆప్షన్ సభ్యుడు ఆలామ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, నాయకులు బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల: ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు

చెప్పారంటే... చేస్తారంతే

ప్రజారంజక మేనిఫెస్టో...

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే కచ్చితంగా నెరవేరుస్తారు.. గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశారు.. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. అటువంటి మనసున్న మారాజు తాజా ఎన్నికల నేపథ్యంలో శనివారం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజారంజకంగా ఉండడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. – సాక్షి నెట్‌వర్క్

నిరుద్యోగులకు మంచి అవకాశం..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగులను ఆదుకున్నారు. ప్రస్తుత మేనిఫెస్టోలో యువతకు స్కిల్ హబ్ సెంటర్ల ద్వారా ఉపాధి కోర్సులు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇవ్వడం వల్ల ఎంతో మందికి మేలు కలుగుతుంది. అలాగే గ్రూప్– 1, గ్రూప్– 2 పరీక్షలు యూపీఎస్సీ తరహాలో నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయం. – పడాల గణేష్, నిరుద్యోగి, పడాలపేట, విజయనగరం మండలం

జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి..



వైఎస్సార్‌కాపు నేస్తం పథకం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదుకున్నారు. ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. ఇప్పటివరకు కాపునేస్తం పథకం ద్వారా నాలుగు విడతల్లో రూ.60 వేల లబ్ధి చేకూరింది. ప్రస్తుతం ఆ పథకాన్ని మళ్లీ కొనసాగించడం అభినందనీయం. ఆయనే మళ్లీ సీఎం కావాలి. – చెంచు రాణి, లబ్ధిదారు, నాయుడుకాలనీ, నెల్లిమర్ల నగర పంచాయతీ

మాట తప్పని నాయకుడు..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట తప్పని నాయకుడు. మాటిస్తే కచ్చితంగా చేస్తాడు. ఇచ్చిన మాట ప్రకారమే పింఛను పెంచుతూ రూ. 3 వేలు చేశాడు. ఈసారి మరో 500 రూపాయలు పెంచుతానని చెప్పడం గొప్ప విషయం. ప్రతిపక్ష పార్టీల నాయకుల్లా అబద్ధపు హామీలైతే ఇవ్వని నాయకుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి. – పిట్టా లక్ష్మణరావు, పింఛనుదారుడు, సారిక గ్రామం, విజయనగరం మండలం

జగన్‌బాబుకు రుణపడి ఉంటాం..



గత ప్రభుత్వాలు మా ఆర్య, వైశ్య సామాజికవర్గానికి ఏ పథకాలు ఇవ్వలేదు. ఓసీల్లో ఎన్నో నిరుపేద కుటుంబాలు ఉన్నప్పటికీ డబ్బున్న వాళ్లగానే మమ్మల్ని పరిగణించేవారు. జగన్‌బాబు ముఖ్యమంత్రి అయ్యాక ఈబీసీ నేస్తం ప్రవేశ పెట్టడంతో మూడు దఫాలుగా రూ. 45 వేల లబ్ధి పొందాను. ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో ఏడు విడతల్లో రూ.1.05 లక్షలు ఇస్తామని చెప్పడం ఎంతో సంతోషంగా ఉంది. –వెంపటి లక్ష్మి, దేవుని నెలివాడ గ్రామం, నెల్లిమర్ల మండలం.

నేడు ఐఎంఏ భవనం ప్రారంభం

విజయనగరం ఫోర్ట్: నగరంలో నూతనంగా నిర్మించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముర్రు జయచంద్రనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వెనుక ఐఎంఏ నూతన భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ భవనాన్ని ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోకన్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి ఐఎంఏ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం విజయవంతం

భోగాపురం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జీఎంఆర్, ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ ఆస్పత్రి వైద్యులు శనివారం ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. 180 మంది కార్మికులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో జీఎంఆర్ సంస్థ అధికారులు, ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీవ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు చైతన్యవంతులు కావాలి..

విజయనగరం టౌన్: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు చైతన్యవంతులు కావాలని నగరపాలక సంస్థ సిబ్బంది కోరారు. ఈ మేరకు నగరంలో శనివారం ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రోజుకు ఐదు డివిజన్‌లలో అవగాహన ర్యాలీలు, సదస్సులు చేపడుతున్నారు. ఓటింగ్‌శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిబ్బంది తెలిపారు.



మన ఓటు..మన ఆయుధంపై అవగాహన ర్యాలీ

• ప్రతిభకు ప్రోత్సాహం



విద్యార్థినికి నగదు అందిస్తున్న సర్పంచ్ నాగరాజు, గ్రామ పెద్దలు

విజయనగరం రూరల్: మండలంలోని గుంకలాం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి.చిన్నారి ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 541 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. దీంతో గ్రామానికి చెందిన శాస్త్రవేత్త వానపల్లి శ్రీనివాసరావు బాలికను ప్రోత్సహిస్తూ గ్రామ పెద్దల చేతుల మీదుగా రూ. 25 వేల నగదు ప్రోత్సాహకాన్ని శనివారం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ బలగం స్వామినాయుడు మరో రూ. 2 వేల నగదు బాలికకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కునుకు వెంకటరావు (నాగరాజు) మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

భోగాపురం: మండలంలోని లింగావలస, రాజాపులోవ, కొత్త, పాత చెరుకుపల్లి, మరడపాలెం, గుడివాడ గ్రామాల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

108 ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం



తవిటినాయుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న, గంగాధర్, నాగేశ్వరరావు

విజయనగరం ఫోర్ట్: ప్రమాదవశాత్తూ మృతి చెందిన 108 అరబిందో ఎమర్జెన్సీ ఉద్యోగి కుటుంబానికి ఆ సంస్థ ఉద్యోగులు ఆర్థికసాయం అందజేశారు. విజయవాడలోని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మృతి చెందిన 11 మంది ఉద్యోగుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7, 32, 773 చొప్పన అందించారు. విజయనగరం జిల్లాకు చెందిన బంకురు తవిటినాయుడు కుటుంబ సభ్యులకు సాయం చేశారు. కార్యక్రమంలో 108 ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరావు, 108 ప్రాజెక్ట్ హెడ్ కె. గంగాధర్, హెచ్‌ఆర్ బ్రహ్మం, లీగల్ అడ్వైజర్ శివరాజు, జిల్లా అధ్యక్షుడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలనకు పట్టం కట్టండి

• నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం 23వ డివిజన్ ఉల్లి వీధి, రంగిరీజు వీధి, కొత్త అగ్రహారం, తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కేదారశెట్టి సీతారామమూర్తి, తదితరులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లగా.. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందన్నారు. సామాన్య వ్యక్తి శాసనసభ్యుడు అయితే ఏ విధమైన అభివృద్ధి చేస్తారో చేసి చూపించారని కొనియాడారు. కూటమి పేరుతో ఎంతమంది కలిసి వచ్చినా జగనన్న విజయాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు కేదారశెట్టి లక్ష్మణమూర్తి మాట్లాడుతూ.. తమ డివిజన్‌లో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందన్నారు. కోలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు వంటివి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు రెండున్నర కోట్ల రూపాయలతో కల్పించినట్లు తెలిపారు. మరోసారి కోలగట్లను శాసనసభ్యుడిగా గెలిపిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతారని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డెంకాడ: ఆర్.తమ్మాపురంలో ప్రచారం చేసున్తన్న బడ్డుకొండ మణిదీప్, బెల్లాన వంశీ, ఎంపీపీ వాసుదేవరావు, తదితరులు



విజయనగరం: డిప్యూటీ మేయర్ శ్రావణికి హారతులతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

దేశానికే ఏపీ ఆదర్శం..

డెంకాడ: సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని జోన్–2 జోనల్ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్ అన్నారు. వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లకు మద్దతుగా మండలంలోని ఆర్.తమ్మాపురం, పేడాడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కుమారుడు బెల్లాన వంశీ, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 3 వేల పింఛన్ అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికీ లక్షలాది రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పుర్రె సంతోషి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కాల జనార్దనరావు, గోపిరాజు, కిరణ్, మెండి జగదీష్, మెండి ప్రకాష్, ములగాడ వినోద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.